వ్యవసాయ డిప్లొమా కోర్సుకు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించే వ్యవసాయ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదలైనట్లు తిరుపతి వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. సి. రమణ తెలిపారు. ఈ కోర్సులో చేరేందుకు పదో తరగతి విద్యార్హత అని వివరించారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2024 ఆగస్ట్ 31 నాటికి 15 నుంచి 22 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. గ్రామీణప్రాంతాలలో ఇంగ్లీష్ చదివిన వారికి , మున్సిపాలిటి పరిధిలో చదివిన వారికీ 75:25 నిష్పత్తిలో సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు. జూన్ ఒకటి నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ సందర్శించాలని ఆయన సూచించారు. ఆన్లైన్ రెజిస్ట్రేషన్, ఇతర వివరాలకు కోసం 0877-2249909, 9618167187 సంప్రదించాలని ఆయన కోరారు.

ఏ తీరుగ దయ చూపెదవో..!

'ఇంకా తెలవారదేమీ.. ఈ చీకటి విడిపోదేమీ..' అంటూ రాత్రంతా జాగారం.. రెండు నెలల పాటు ప్రచార పర్వం, మే 13న పోలింగ్ ప్రక్రియ.. వెరశి అభ్యర్థుల భవితవ్యం మంగళవారానికి తేలనుంది.. మధ్యాహ్నానికే టిడిపి కూటమా, వైసిపినా అన్నది స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జిల్లావ్యాప్త ప్రథమ, ద్వితీయ నాయకత్వమంతా తిరుపతి హోటళ్లు, లాడ్జీలలో తిష్ట వేసింది. ఎలక్షన్ కమిషన్ కౌంటింగ్ ప్రక్రియను చాలా సీరియస్‌గా తీసుకున్న నేపథ్యంలో అభ్యర్థుల గెలుపు ఓటముల ప్రక్రియ నరాలు తెగే ఉత్కంఠతో సాగనుంది. ఎంఎల్ఎ అభ్యర్థి వంద కోట్లు, ఎంపి అభ్యర్థి సైతం దాదాపు అదే స్థాయిలో డబ్బులు వెదజల్లారు.. వైసిపి 'సంక్షేమాన్ని' నమ్ముకుంది. టిడిపి కూటమి 'అధికార పార్టీపై వ్యతిరేకతను' పెంచి పోషించింది. ఈ నేపథ్యంలో ఓటరు మహాశయ గుంభనంగా వేసిన ఓటు 'తీర్పు' నేడే తేలనుంది. అభ్యర్థుల్లోనే కాదు, సాధారణ జనంలోనూ ఒకటే టెన్షన్.. గెలుపు ఎవరిది..? అన్నదే అంతటా చర్చ. అభ్యర్థులు మాత్రం 'ఏ తీరుగ నను దయచూపెదవో' అంటూ ఈవిఎంలను భక్తితో కొలుస్తున్నారు.

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఎన్నికల ఫలితాల కోసం గత నెల 13 నుండీ ఫలితాల ఉత్కంఠకు మంగళవారం వీడనుంది. గత నెల 13వ తేది ఎన్నికల పోలింగ్ ముగిసింది. 21 రోజులు రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు, ఓటర్లు ఎంతో ఆసక్తి ఎదురు చూస్తున్నారు. ఎన్నికల సర్వేల ఊహాగానాలతో ఫలితాలపై అంచనాలు వేసినా మంగళవారం అసెంబ్లి, పార్లమెంట్ నియోజవర్గాల్లో స్పష్టంగా గెలుపుఓటములు తెల్చేపనిలో అధికార యంత్రాగం కౌటింగ్ ఏర్పాట్లు పూర్తి చేసింది. చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారి మురకంబట్టు వద్ద ఉన్న ఎస్వీ సెట్‌ను కౌటింగ్ జరగనుంది. అధికార, ప్రతిపక్ష పార్టీల చెందిన ముఖ్య నేతలు అభ్యర్థులు ఇప్పటికే చిత్తూరులో మకాం వేసి కౌటింగ్ ఏజెంట్లు వ్యవహరించాల్సిన తీరుపై దిశానిర్ధేశం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 2024 ఎన్నికలు రాజకీయ పార్టీలు, ఓటర్లలో ఆసక్తి రేపాయి. ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే ఊహాగానాల మధ్య ఈవిఎంలో ఓటరు ఎటువైపు మగ్గుచూపారనే ఆసక్తి సర్వత్రానెలకొంది.

ఎస్వీ సెట్‌లో కౌంటింగ్ కేంద్రం

నియోజవర్గానికి 14 టేబుల్స్

చిత్తూరు పార్లమెంట్ నియోజవర్గంతో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు విడివిడిగా ఓట్ల లెక్కింపు ఉంటుంది. ప్రతి అసెంబ్లి నియోజవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల సంఖ్యను బట్టి 17 నుండి 21 రౌండ్లు వరకు ఈవీఎంలోట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ప్రతి టేబుల్‌కు పర్యవేక్షకులు , సహాయులు, ఒక మైకో అబ్జర్వర్ ఉంటారు. ఎస్వి సెట్‌లో నిర్వహించనున్న ఒక పార్లమెంట్ ఏడు అసెంబ్లి నియోజకవర్గాల కౌటింగ్ కోసం 318 మంది పర్యవేక్షకులు, 383 మంది సహాయకులు, 360 మంది సూక్ష్మ పరిశీలకును నియమించారు. వీరితో పాటు ఐదు మంది ప్రత్యేక పరిశీలకును నియమించారు. వీరి పర్యవేక్షణలో కౌటింగ్ జరనుంది. రిజర్వర్డ్ సిబ్బందితో కలపి 1088 మంది కౌటింగ్‌లో పాల్గొన్నారు. కౌటింగ్ ప్రారంభం మొదటి పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కిస్తారు. మంగళవారం ఉదయం ఆరు గంటలకు ప్రారంభం కానుంది.

జిల్లాలో పోలింగ్‌శాతం ఇలా

2024 సాధారన ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు ఓటరు ఆసక్తి చూపడంతో ఓటింగ్‌శాతం గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో రికార్డు స్థాయిలో నమోదైయింది. జిల్లా వ్యాప్తంగా అసెంబ్లి నియోజకవర్గాలో 97.09శాతం నమోదు కాగా పార్లమెంట్ పరిధిలో 85.77 శాతం నమోదయింది. నియోజవర్గాల వారిగా చూస్తే చిత్తూరు 81.24, పుంగనూరు 86.62, నగరి 87.08, జీడి నెల్లూరు 88.69, పూతలపట్టు 87.66 , పలమనేరు 87.9, కుప్పం 89.88 శాతం నమోదయింది. ఓట్ల లెక్కింపు విషయానికి వస్తే పుంగనూరు 19, నగరి 17, జీడినెల్లూరు 19, చిత్తూరు 17, పూతలపట్టు 19, పలమనేరు 21, కుప్పం 18 రౌండ్లులో ఓట్ల చెక్కింపు చేపట్టనున్నారు. ఈవిఎంలు, వివి ప్యాడ్సులో ఓట్ల తేడాను గుర్తించేందుకు ఏడు నియోజవర్గాలో ఐదు ఈవిఎంలు, ఐదు వివిప్యాడ్స్‌లను ఎంపిక చేసుకొని పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు, కౌటింగ్ పరిశీలకుల సమక్షంలో ఈవిఎంలో పోలైన ఓట్లు, వివిప్యాడ్స్‌లో ఉన్న ఓటర్ సిప్పులు పరిశీలించనున్నారు.

ఈవిఎం కౌంటింగ్ నేడే

ఉదయం 8 గంటలకే కౌంటింగ్
అందరిలోనూ నరాలు తెగే ఉత్కంఠ
జోరుగా బెట్టింగుల జోరు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్‌లకు సంబంధించి మే 13న పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ దేశవ్యాప్తంగా మరికొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియతో ప్రారంభం కానుంది. తిరుపతి జిల్లాలో 19,503 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 15 టేబుళ్లలో కౌంట్ చేయనున్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి 22,957 ఓట్లు 20 టేబుళ్లలో లెక్కించనున్నారు. కౌంటింగ్ సిబ్బంది సమయానికి రాకపోతే సస్పెన్షన్ తప్పనిసరి అని ఎన్నికల అధికారి హెచ్చరించారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి తిరుపతి బైపాస్‌రోడ్డులోనూ ఆర్‌విఎస్ మెడికల్ కాలేజీ, తిరుపతి సంబంధించి శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. ఏర్పాట్లను పోలింగ్ ముగిసినప్పటి నుంచి జిల్లాల ఎన్నికల అధికారులు షన్మోహన్, ప్రవీణ్‌కుమార్‌లు పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. చిత్తూరులో 912మందిని కౌంటింగ్ విధులకు ఉపయోగిస్తున్నారు. తిరుపతి అత్యంత సమస్యాత్మకం కావడంతో 2,500 మందిని అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లుగా ఉన్నారు. తిరుపతి జిల్లాలో తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరితో పాటు తిరుపతి పార్లమెంట్ కౌంటింగ్ జరగనుంది. సత్యవేడు ఫలితం మొదటగా రానుంది. చివరగా చంద్రగిరి అసెంబ్లీ రానుంది. తిరుపతి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకూ 133 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఒక్క తిరుపతిలోనే 46 మంది పోటీ చేశారు. 26 మంది తిరుపతి పార్లమెంట్‌కు ఉన్నారు. చిత్తూరు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 96 మంది బరిలో ఉన్నారు. పార్లమెంట్‌కు 19 మంది పోటీలో ఉన్నారు. ఎన్నికల్లో ప్రధానంగా వైసిపి, టిడిపి కూటమి, ఇండియా ఫోరం వేదిక మధ్య పోటీ నెలకొంది.

ర్యాండమైజేషన్ పూర్తి

జూన్ 4న కౌంటింగ్ చేపట్టనున్న నేపథ్యంలో సిబ్బందికి రెండో ర్యాండమైజేషన్ పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్ విసి హాల్ నందు కౌంటింగ్ అబ్జర్వర్లు ఉజ్వల్ కుమార్ ఘోష్ (తిరుపతి, సూళ్లూరుపేట నియోజక వర్గం), కైలాస్ వాంఖడే (చిత్తూరు పార్లమెంట్ చంద్రగిరి నియోజక వర్గం), జ్యోతి(గూడూరు, సత్యవేడు నియోజకవర్గం), డా. జ్యోత్స్న విద్యాసాగర్ హిరాముఖే పడియార్ (వెంకటగిరి, శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజక వర్గాలు) శిక్షణ పూర్తయ్యింది.

'గీత'దాటితే 'తాటే'

తిరుపతి, చిత్తూరు ఎస్పీల హెచ్చరిక
అంతటా 144 సెక్షన్,30 యాక్ట్
భారీగా మద్యం, ఆయుధాలు స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

దేశవ్యాప్తంగా కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతున్న నేపథ్యంలో ఎలాంటి హింస జరగకుండా చిత్తూరులో మూడంచెలు, తిరుపతిలో నాలుగంచెల భద్రత కల్పించినట్లు ఎస్పిలు విఎన్ మణికంఠ చందోలు, హర్షవర్ధన్‌రాజు వెల్లడించారు. అంతటా 144 సెక్షన్, పోలీసు 30 యాక్ట్ అమల్లో ఉంటుందని, ఎలాంటి హింస జరిగినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా 'గీత' దాటితే తాట తీసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని, శాంతిభద్రతత పరిరక్షణే ధ్యేయంగా కౌంటింగ్ విధులు నిర్వహించనున్నామని చెప్పారు.

చిత్తూరు జిల్లాకు సంబంధించి ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ ఓట్ల లెక్కింపు బైపాస్‌రోడ్డులోని ఆర్‌విఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్‌కు సంబంధించి పద్మావతి మహిళా యూనివర్సిటీలో కౌంటింగ్ నిర్వహించనున్నారు. వాట్సాప్‌ల్లో ప్రేరేపించే మెసేజ్‌లు పెడితే అడ్మిన్లపై కేసు పెడతామని డిజిపి హరీష్‌కుమార్ గుప్త హెచ్చరించారు. కౌంటింగ్ రోజు హింసకు పాల్పడినా, ప్రేరేపించినా గుర్తించినవారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. చిత్తూరులో 2వేల మంది, తిరుపతిలో 3వేల మందితో కౌంటింగ్ బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గాల్లో అల్లర్లు, గొడవలు జరగకుండా ప్రత్యేక పారామిలటరీ, స్ట్రైకింగ్ ఫోర్స్‌లను రంగంలోకి దింపారు. కర్నాటక, తమిళనాడుల్లో కేవలం పార్లమెంట్ కౌంటింగ్ మాత్రమే ఉండడంతో, అక్కడ నుంచి సైతం పోలీసులను బందోబస్తుకు ఉపయోగిస్తున్నారు. పాస్‌లున్న ఏజెంట్లను మాత్రమే అనుమతిస్తామని, పాస్‌లు లేనివారు కౌంటింగ్ కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండాలని, చుట్టుపక్కల షాపులు, రవాణా ఉండరాదన్నారు. భద్రతా ఏర్పాట్లలో అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు,ఎన్‌ఐసి డిఐఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏజెంట్స్ వద్ద ఉండాల్సిన ఫామ్స్ ఇవే!

మంగళవారం జరిగే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఏజెంట్స్ వద్ద ఉండాల్సిన ఫామ్స్

ఫామ్-17: ప్రతి బూత్‌లో పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్ని ఓట్లు పోలయ్యాయనే వివరాలతో పీవో సంతకం చేసి పార్టీల ఏజెంట్లకు ఇచ్చే పత్రం. వీటిని కౌంటింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి.

ఫామ్ 18: ఇది కౌంటింగ్ ఏజెంట్ నియామక పత్రం. ఆర్వో జారీచేసిన ఈ సర్టిఫికెట్ ఉంటేనే ఏజెంట్లను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తారు.

సిబ్బంది ఆలస్యంగా వస్తే సస్పెన్షన్ : జేసీ

చిత్తూరు అర్బన్ : జిల్లాలో నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియకు సిబ్బంది ఆలస్యంగా వస్తే సస్పెండ్ చేస్తామని జేసీ శ్రీనివాసులు హెచ్చరించారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి ఓట్లు లెక్కింపుకు 14 టేబుల్స్ ద్వారా 17 రౌండ్లు పూర్తవుతుందని, కౌంటింగ్ టేబుల్స్ కు 19 మంది సూపర్వైజర్లు, 25 మంది అసిస్టెంట్ సూపర్వైజర్లు, 22 మంది సూక్ష్మ పరిశీలకులు, చిత్తూరు పార్లమెంటరీ సెగ్మెంట్ కి సంబంధించి 14 టేబుల్స్‌ను, 16 మంది సూపర్వైజర్లు, 17 మంది అసిస్టెంట్ సూపర్వైజర్లు, 19 సూక్ష్మ పరిశీలకులు నియమించడం జరిగింది అని తెలిపారు. ఈ సమావేశంలో డీటీలు హిమగిరి, కిరణ్, ధనంజయులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ రూమ్‌ల సందర్శన

జిల్లా కౌంటింగ్ ఇన్‌ఛార్జ్ కె.వి.మోహన్ రావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎస్వీ సెట్ కాలేజీలోని కౌంటింగ్ గదులను చిత్తూరు, తిరుపతి జిల్లాల కౌంటింగ్ ఇన్‌ఛార్జ్ ఐజీ కె.వి.మోహన్ రావు, ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, జిల్లా అధికారులతో సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. కాలేజీ పరిసరాలు, పార్కింగ్ ప్రదేశాలు, కౌంటింగ్ గదులు, సి.సి.కెమెరాల పని తీరు, స్ట్రాంగ్ రూమ్లు, మీడియా పాత్రికేయుల వెయిటింగ్ హాల్‌లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరగడానికి తీసుకున్న చర్యల గురించి ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఐజీ మాట్లాడుతూ రేపటి రోజున జరగనున్న ఓట్ల లెక్కింపు ఎంతో పగడ్బందీగా జరిపించాలని దానికి గాను తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సక్రమంగా, పారదర్శకంగా జరిపించాలని కౌంటింగ్ గదుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణ, నిష్పక్షపాత ధోరణితో పనిచేయాలని, కౌంటింగ్ రోజున ఎంతో కీలకమని శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసు అధికారుల నుంచి సిబ్బంది వరకు అందరు తమ విధులను ఎంతో క్రమశిక్షణతో, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎవరైనా తమ విధుల పట్ల అలసత్వం వహిస్తే ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని తెలిపారు. సీసీ కెమెరా పర్యవేక్షణ, సెక్యూరిటీ వ్యవస్థలు కఠినంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో 144సెక్షన్‌ను కఠినంగా అమలుచేయాలని శాంతి భద్రతలపై రాజీ పడొద్దని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరి ఫుల్లా, అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. జి.నాగేశ్వర రావు, డి.టి.సి. డి.ఎస్పీ శ్రావణ్ కుమార్, ఏ.ఆర్ డి.ఎస్పీ ఇలియాస్ బాషా, ట్రైనింగ్ డిఎస్పీ పావన్ కుమార్, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గంధమనేని పారిజాతమ్మ మరణం తీరనిలోటు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తొలితరం కమ్యూనిస్టు నేత, పుత్తూరు మాజీ శాసనసభ్యులు గంధమనేని శివయ్య సతీమణి గంధమనేని పారిజాతమ్మ మరణం ఉద్యమానికి తీరని లోటని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. చెన్నయ్‌లో సోమవారం గంధమనేని పారిజాతమ్మ పార్థివ దేహానికి నారాయణ నివాళి అర్పించారు. పారిజాతమ్మ (84) వృద్ధాప్యరీత్యా ఆదివారం సాయంత్రం చెన్నయ్‌లో మృతిచెందారు. గంధమనేని శివయ్య, పారిజాతమ్మ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రేణిగుంట మండలం గాజులమండ్యం వద్ద చక్కెర పరిశ్రమ రావడానికి గంధమనేని శివయ్య ప్రధాన భూమిక పోషించారన్నారు. న్యాయవాదిగా పనిచేశారని, సిపిఐ తరపున పుత్తూరు శాసనసభ్యులుగా ఉన్నారన్నారు. గంధమనేని పారిజాతమ్మ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతో అండగా నిలిచారన్నారు. పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గంధమనేని శివయ్య1970 దశకంలో సిపిఐలో కీకల నేతగా వ్యవహరించారు. 1972-77 మధ్యకాలంలో పుత్తూరు ఎంఎల్ఎగా పనిచేశారు. ఈ దంపతులకు కుమారుడు గౌతమ్, కుమార్తె విజయలక్ష్మి ఉన్నారు. పారిజాతమ్మకు నివాళి అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, రాష్ట్ర సమితి సభ్యులు డాక్టర్ టి.జనార్ధన్, సీనియర్ నాయకులు బి.తులసేంద్ర, నాయకులు చిన్నిరాజ్, సుధాకర్‌రెడ్డి, నాగేంద్ర, ఎం.ప్రసాద్ ఉన్నారు.



ఆమె అంత్యక్రియలను సోమవారం సాయంత్రం చెన్నయ్ కోడంబాక్కం ఎన్‌టిఆర్ స్ట్రీట్‌లోని స్వగృహంలో నిర్వహించినట్లు కొడుకు గౌతమ్ తెలిపారు. పారిజాతమ్మ మాజీ ఎంఎల్‌సి జయచంద్రనాయుడికి సోదరి కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యాండ్ లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, ఉమ్మడి చిత్తూరు డీసీసీ బ్యాంకు జిల్లా మాజీ అధ్యక్షులు జి. హరీష్ నాయుడు, సీపీఐ జిల్లా నేత రామానాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నిరాజ్, పిచ్చాటూరు మాజీ జడ్పీటీసీ సభ్యులు జి.బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గజ అలజడి

దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

ప్రజాశక్తి-సోమల:

సోమల మండలంలోని పేటూరు సమీపంలోని ఎడ్లపల్లి తదితర అటవీ సమీప పంట పొలాలపై ఏనుగుల దాడులు సోమవారం కూడా కొనసాగాయి. రైతు చిట్టికి చెందిన పలు మామిడి చెట్లను విరిచి వేసి కాయలను క్రింద పడవేసి త్రొక్కి తీవ్ర నష్టం కలిగించినట్టు రైతు తెలిపారు. పేటూరు గ్రామానికి చెందిన విష్ణు, ప్రసాద్ సుబ్రహ్మణ్యం, చంద్ర తదితర రైతులకు చెందిన టమోటా మామిడి పంటలపై దాడి చేసి తీవ్ర నష్టాన్ని కలిగించినట్టు తెలిపారు. మూడు ఏనుగులు రైతులకు కంటిమీద కునుకు లేకుండా పంట నష్టాన్ని కలిగిస్తూ ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఆటు పంట నష్టాన్ని కలిగిస్తూ ఇటు బోరు పైపులు డ్రిప్పు పరికరాలు కూడా ధ్వంసం చేస్తూ రైతులను కోలుకోలేని స్థితికి నెట్టేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. గజదాడుల నుంచి రైతులను పంట పొలాలను కాపాడవలసిన అటవీ శాఖ వారు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నట్లు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుల భారీ నుంచి శాశ్వత పరిష్కారాన్ని చూపించి రైతులను పంట పొలాలను కాపాడాలని ఈ ప్రాంత రైతులు ప్రజలు కోరుతున్నారు.

సంయమనం పాటించాలి

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు

ప్రజాశక్తి-వికోట: సార్వత్రిక ఎన్నికల ఫలితాల మంగళవారం వెలువడనున్న నేపథ్యంలో ప్రజలు సంయమనం పాటించి శాంతి భద్రతలకు, మండలంలో ప్రశాంత వాతావరణానికి సహకరించాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ శ్రేణులు పార్టీ విజయం సాధించిన అనంతరం బాణసంచా పేల్చడం, ప్రత్యర్థి పార్టీల నేతల పట్ల కించపరిచే ధోరనితో మాట్లాడటం వాట్సాప్‌లలో అభ్యంతరకర పోస్టులు పెట్టడం, ప్రచార మాధ్యమాల్లో కించపరిచే వ్యాఖ్యలు పెట్టడం వంటివి చేయరాదని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలంలో 144సెక్షన్, పోలీస్ 30యాక్ట్ అమల్లో ఉన్నందున ప్రజలందరూ ఇంట్లోనే ఉండి ఎన్నికల ఫలితాలను వీక్షించాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రోత్సహించరాదని ప్రతి ఒక్కరూ మండలంలోని ప్రజల శాంతిభద్రతలకు స్వేచ్ఛకు భంగం కలగకుండా నడుచుకోవాలని పిలుపునిచ్చారు.

క్రికెట్ టోర్నీ విజేత గంగాధరనెల్లూరు జట్టు

గెలుపొందిన జట్టుకు చెక్ అందజేస్తున్న చిట్టిబాబునాయుడు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు ప్రవీణ్ క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో గంగాధరనెల్లూరు జట్టు విజేతగా నిలిచి ంది. రన్నర్స్‌గా పూతలపట్టు జట్టు, కడప గుంట జట్టు మూడో స్థానంలో రాణిం చిన జట్టులకు గంగాధర నెల్లూరు హై స్కూల్ గ్రౌండ్లో విజేతలకు టోర్నమెంట్ నిర్వాహకులు ప్రవీణ్, టిడిపి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణమనాయుడు, పార్లమెంట్ ఎస్‌ఎసి ఎల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్‌తో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ10 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలును అందజేశారు. నేతలు కిషన్ చంద్, నియాజ్ అలీ, దేవరాజులు, విజయకుమార్ రెడ్డి, పుష్పరాజ్, జీవరత్నం, శాంత కుమార్ పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

ప్రజాశక్తి-వికోట/పలమనేరు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఏజెంట్లు అప్రమత్తంగా

వ్యవహరించాలని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి టీడీపీ శ్రేణులకు సూచించారు. పలమనేరు టీడీపీ కార్యాలయయంలో సోమవారం కౌంటింగ్ ఏజెంట్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఓట్ల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి చివరి దాకా అందరు అప్రమత్తతో వ్యవహారించాలన్నారు. ఎన్నికల నియమావళిలోని నిబంధనలను పాటించాలని ఏదేని సమస్యలు, అభ్యంతరాలు తలెత్తితే ఎన్నికల అధికారులకు తెలపాలన్నారు. ప్రధానంగా పోస్టల్ బ్యాలెట్ విషయంలో చాలా జాగ్రత్త అవసరమని ప్రతి ఒక్కరు కౌంటింగ్ ముగిసే వరకు ఉండాలన్నారు. మొత్తం 21రౌండ్లు ఉంటాయని అన్ని రౌండ్స్ జరిగే దాకా ఎవరు సంయమనం కోల్పోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఆర్‌వీ బాలాజీ, రామచంద్ర నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కిషోర్ గౌడ్, రంగనాథ్, సోమశేఖర్ గౌడ్, ఎల్ భాస్కర్‌లతోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

గజరాజుపై వేణుగోపాలుడి విహారం



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలోని వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలో భాగంగా ఆరవ రోజు సోమవారం రాత్రి గజవాహనంపై, ఉదయం హనుమంత వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాట ప్రదర్శనలు, భక్తజనుల గోవిందనామస్మరం, మంగళవాయిద్యాలు, వేద ఘోష నడుమ వాహన సేవలు అంగరంగ వైభవంగా సాగాయి. వేకువజామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా తోమా, అర్చన, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, మొదటి గంట, బలి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 7.30గంటల నుంచి 9.30గంటల వరకు హనుమంతవాహనంపై కొలువుదీరి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. మధ్యాహ్నం 3గంటల నుంచి వేదపండితులు ఆలయంలో వేదమంత్రాలతో వసంతోత్సవం, ఆస్థానం నిర్వహించి పసుపు, చందనం, వంటి సుగంధ ద్రవ్యాలను చల్లారు. ఆనంతరం స్వామివారల్లను మాడవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించారు. అనంతరం ఆలయంలో శుద్ధి, తోమాల, రాత్రి గంట చేపట్టారు. అదే విధంగా సాయంత్రం 5.30నుంచి 6.30 గంటల నడుమ పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పాలతో సుందరంగా ఆలంకరించి ఆలయ ఆవరణంలోని ఊజంల్ మండపంలోకి వేంచేసి వేద పండితులు వేదమంత్రాల నడుమ ఊంజల్ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, సూపర్డెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ కుమార్, షారాబ్ బాబు సురేష్, కంకణ బట్టర్ నారాయణం దశరది, వేద పండితులు గోపాలచారి స్వామి, తరుణ్ కుమార్ స్వామి, పలువురు పాల్గొన్నారు.

ఆలరించిన సంగీత కచ్చేరి..

టీటీడీ ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిర్ వారు నిర్వహించిన సంగీత కచ్చేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. స్వామివారికి వివిధ రకాలైన భక్తి గీతాలను ఆలపించి స్వామివారిని పర్వశింప చేశారు. రాత్రి 7గంటలకు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి గజవాహనంపై కొలువుదీర్చారు. అనంతరం గజవాహన సేవ అంగరంగ వైభవంగా జలిగింది. భక్తులు ఇంటింట కర్పూర హాతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 9.45గంటలకు టీటీడీ వేదపండితులు స్వామివారిని ఏకాంత సేవలో పవళింష చేశారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ రోజు మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై విహరిస్తారని ఆలయాధికారి సురేష్‌కుమార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న అభినయరెడ్డి

అభినయరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామివారిని తిరుపతి డిప్యూటీ మేయర్, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి సోమవారం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభినయరెడ్డికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వచనలు అందించారు. ఈ సందర్భంగా అభినయరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ప్రమాణ స్వీకారం చేయాలని, అలాగే తిరుపతి ఎమ్మెల్యేగా విజయం సాధించేలా ఆశీర్వచనలు అందించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనార్థం తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి అభినయరెడ్డి వచ్చినట్లు సమాచారం అందుకున్న కార్వేటినగరం మండల నాయకులు అక్కడికి చేరుకుని ఆయనను శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టుబాల చిరంజీవిరెడ్డి, మాజీ ఎంపిటీసీ పురుషోత్తం రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేడుకగా అర్జున తపస్సు

ప్రజాశక్తి-సోమల: సోమల పంచాయతీ భారతం మిట్ట నందు జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం అర్జున తపస్సు కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. మహాభారత యజ్ఞ ప్రాంగణంలో అర్జున తపస్మాన్ చెట్టును నాటి దానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిటారు కొమ్మన అర్జునుడు ఆశీనుడయ్యే విధంగా ఏర్పాట్లను చేశారు. సాయంత్రం 6గంటల నుంచి అర్జున పాత్రధారి భక్తజన సందోహం నడుమ మహాభారతంలోని కొన్ని ఘట్టాలకు సంబంధించిన పద్యాలను పాడుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ చివరి వరకు చేరుకుని తనకోసం కేటాయించిన స్థానంలో ఆశీనులయ్యారు. అనంతరం తన వెంట తీసుకువెళ్లిన బొరుగులు తీపి పదార్థాలు, నిమ్మ పండ్లు, విభూది పండ్లు తదితర ప్రసాదాలను భక్తులపై చల్లారు. అర్జునుడు అందించిన ప్రసాదంలో ఏదేని తమకు దొరికిన మంచి జరుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. కాగా కార్యక్రమం మొత్తాన్ని పాండవులు, ద్రౌపతి విగ్రహాల సాక్షిగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

డాక్టర్ రవిరాజు సేవలు అభినందనీయం

- డాక్టర్ గోపినాథ్

ప్రజాశక్తి-కార్వేటినగరం: జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు సేవలు అభినందనీయమని డాక్టర్ గోపినాథ్ అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో డాక్టర్ రవిరాజు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ వృత్తి రీత్య అంకిత భావంతో పనిచేస్తూ వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఒక మారుమూల గ్రామంలో సాదారణ కుటుంభం జన్మించి వృత్తి రీత్య ఇంతింతై వటుడింతై అన్నట్లుగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారిగా ఎదగడంలో ఆయన పట్టుదల ఎంతో ఉందన్నారు. అనంతరం సీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ ఇస్మాయిల్, డాక్టర్ భువనేశ్వరీ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన డాక్టర్ రవిరాజు డాక్టర్లకు రోల్ మోడల్‌గా నిలిచారని గుర్తు చేశారు. కార్వేటినగరం పెద్ద దళితవాడలో ఒక మహిళ 70కేజీల గడ్డతో బాధపడుతున్నట్లు గుర్తించి తన సొంత నిధులతో గడ్డను తొలగించి ఆ మహిళలకు పునర్జీవం పోసిన వ్యక్తి డాక్టర్ రవిరాజు అని కొనియాడారు. అలాగే కోదండరామాపురం గ్రామంలో ఆంత్రాక్స్ వ్యాధి సోకి పలువురు మృతి చెందడాన్ని గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించి గ్రామస్తులకు అండగా నిలిచారని, అదే విధంగా కరో మహ్మామారి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన సమయంలోకూడా ధైర్యంగా ముందుకొచ్చి దాతల సహాయంతో మాస్కులు, ఆక్సిజన్ కాన్సెంటర్లు తెచ్చి కరోనా బాధితులకు అండగా నిలిచిన ఘనత కూడా డాక్టర్ రవిరాజుకే దక్కుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్యా కేంద్రాల్లో కూడా బీపీ, షుగర్ చెకాప్లతో పాటు కాన్పులు, కునీ ఆపరేషన్లు చేయించిన ఘనత కూడా ఆయనదేనని కొనియాడారు. వృత్తి రత్య మరుగైన సేవలు అందించన రవిరాజుకు సీఎం వైఎస్ జగన్మోగన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారిగా, అలాగే డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి చేతుల మీదుగా, అదే విధంగా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా అనేక సార్లు అవార్డులు, రివార్డులు అందుకున్న ఘనత కూడా డాక్టర్ రవిరాజుకే దక్కుతుందన్నారు. అనంతరం పలువురు వైద్యాధికారులు, స్థానికులు, స్నేహితులు మాట్లాడుతూ డాక్టర్ రవిరాజు వైద్యాధికారిగా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పదవీవిరమణ పొందిన డాక్టర్ రవిరాజును వైద్య సిబ్బంది శాలువలు కప్పి, గజమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ హేమశ్రీ, విశ్రాంతి హెచ్‌ఎం విజయకుమార్ పిళ్లై, వైద్య సిబ్బంది అంబరీషీరాజు, త్యాగరాజు, హిదయతుల్లా, వైద్యసిబ్బంది పలువురు పాల్గొన్నారు.



రవిరాజును సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

నేతల్లో టెన్షన్.. టెన్షన్

- కౌంటింగ్‌కు బయలుదేరిన నేతలు

ప్రజాశక్తి-వికోట: సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఎన్నికల కౌంటింగ్‌కు కౌంట్ డౌన్ మొదలైన నేపథ్యంలో ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. ప్రధాన పార్టీల నేతల్లో టెన్షన్ మొదలై కౌంటింగ్ కేంద్రాలకు సోమవారం సాయంత్రం పెద్ద ఎత్తున నేతలు బయలుదేరారు. మండలంలో టీ దుకాణాలు హోటళ్ల ఏ నలుగురు ఓచోట చేరిన ఎన్నికల ఫలితాలపైనే చర్చలు జరుగుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ భిన్న అభిప్రాయాలను వెలువరించడంతో పెరిగిన ఓటింగ్ మార్గంగా ఉండడంతో ఈసారి జరిగిన ఎన్నికలు సరలి మేధావులకు కూడా అంతుపట్టని రీతిలో తయారయిందని విశ్లేషకులు తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో అధికార వైసీపీ నేతలు తప్పక తామే మరల అధికారంలోకి వస్తామన్న ధీమాతో కౌంటింగ్ కేంద్రాలకు బయలుదేరారు. అదేవిధంగా ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ ఈసారి కూటమిదే అధికారం అన్న ధీమాతో జాతీయస్థాయిలోని ప్రధాన సర్వేలన్నీ తేల్చి చెప్పడంతో రెట్టింపు ఉత్సాహంతో పెద్ద ఎత్తున వాహనాల్లో కౌంటింగ్ కోసం తరలివెళ్లారు. వీరితోపాటు బిఎస్‌పి, విసీకే పార్టీల నేతలు కూడా కౌంటింగ్ కోసం తరలి వెళ్లారు.

నీలమ్మకు నివాళి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని మొండివెంగనపల్లి పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్త భాస్కర్ తల్లి నీలమ్మ అనారోగ్యంతో సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛర్జ్ మోహన్‌మురళి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. గంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మురుగారెడ్డి, మండల యువ నాయకుడు లోకేష్ రెడ్డి, దళిత నాయకులు వాసు, హరినాథ్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

మహాభారత ఉత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ చెంచుగుడి మహాభారతం ధ్వజారహణంలో సోమవారం ఉభయదాతగా ఎంపీటీసీ హరి విజయ శేఖర్ రెడ్డి, జయ ప్రసాద్ రెడ్డి, ఆలయ ధర్మకర్త పూల వెంకటరామిరెడ్డి, అనిల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ పూజారులు దర్శనం కల్పించి అత్యంత ప్రసాదం అందించారు. మహాభారత ఉత్సవం ప్రారంభమైంది.

నోటీసులు లెక్క చేయని కబ్జాదారులు

నిషేధిత జాబితా భూమిలో అక్రమ నిర్మాణాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ మంగళం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 31లో గల రెండు ఎకరాల 65 సెంట్లు భూమిని ప్రభుత్వం నిషేధిత జాబితా(22ఎ)లో చేర్చింది. గతంలో సదరు సర్వే నెంబర్లో భూ క్రయవిక్రయాలు జరిగి రిజిస్ట్రేషన్లు కూడా నడిచాయి. అయితే సదరు సర్వే నెంబర్లు గల భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని, అందుకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని తిరుపతి అర్బన్ మండల తాహశీల్దార్ నాలుగు రోజులకు మునుపు పంచాయతీ కార్యదర్శికి మెమో, నోటీసులను జారీ చేశారు. దీనిపై నిషేధిత జాబితాలో ఉన్న స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని, చేపట్టిన నిర్మాణాలను అక్రమ నిర్మాణంగా పరిగణించి కూల్చివేస్తామని ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్ సదరు అక్రమ నిర్మాణదారుడు వెంకటేష్ రెడ్డి కి నోటీసులు పంపారు. అయినా అధికారుల ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారుల నుంచి ఆదేశాలు రాగానే అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్ తెలిపారు.

కఠినమైన ఆంక్షలు.. అతిక్రమిస్తే చర్యలు

✦ చట్టాన్ని అతిక్రమిస్తే నాన్ బెయిలబుల్ కేసుల నమోదు

✦ సీఐ సుదర్శన్ ప్రసాద్ హెచ్చరిక



సుదర్శన్ ప్రసాద్, పూతలపట్టు సీఐ

సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు సందర్భంగా కోడ్‌ను మరింత పటిష్ట పరచడానికి పోలీసు శాఖ కఠినమైన ఆంక్షలు విధిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు కోర్టు నియమ నిబంధనలపై పోలీసులు నిత్యం పట్టణ, గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి ఎస్‌వి సెట్ కళాశాలలో మంగళవారం కౌంటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. **ప్రజాశక్తి-పూతలపట్టు**

పోలింగ్ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అల్లర్ల సందర్భంగా ఎన్నికల కమిషన్ కోడ్ పట్ల మరింత కట్టుదిట్టమైన చర్యలకు రంగం సిద్ధమైంది. ఓట్ల లెక్కింపు సందర్భంగా మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. తదనుగునంగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల కమిషన్ ముందస్తు చర్యలో భాగంగా ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలోకి దింపింది. సోమవారం పోలీసు బలగాలు సమస్యాత్మకమైన గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గుంపులుగా ప్రజలు ఎక్కడ ఉన్నా చదరగొడుతున్నారు. మంగళవారం రోడ్లపైకి రాకూడదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

500 మీటర్ల వరకు ఆంక్షలు..

పూతలపట్టు మండల పరిధిలోని ఆర్‌వి ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కళాశాలకు 500మీటర్ల వరకు పటిష్టమైన ఆంక్షలు విధించారు. ఈ పరిధిలో అనుమానితులుగా కనిపిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఇదివరకే ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాన్ బెయిలబుల్ కేసులు..

కోడ్‌ను అధిగమించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని పూతలపట్టు సీఐ సుదర్శన్ ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మంగళవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు మండలంలో ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడిన సహించేది లేదన్నారు. 144సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, బాణాసంచాలు కాల్చడం, ర్యాలీలు నిరపించడం వంటివి చేయకూడదు.

శాంతికి భంగం కలిగించొద్దు



ప్రజాశక్తి-తవణంపల్లి: ఎన్నికల ఫలితాల నేపథ్యంలో గ్రామాల్లో శాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. కవ్వింపు చర్యలు, అల్లర్లకు పాల్పడితే కఠిన కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంద న్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులకు సహకరించాలని కోరారు.

ప్రజల్లో మనోధైర్యం పెంచేందుకే కవాతు

డిసిఐబి జయరాం నాయక్

ప్రజాశక్తి-సోమల: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్న నేపథ్యంలో ప్రజలలో మనోధైర్యాన్ని పెంచి అభద్రతా భావాన్ని తొలగించేందుకే ఆర్మీ జవాన్లతో కవాతు నిర్వహించినట్లు డిసిఐబి జయరాం నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం 30మంది కేంద్ర బలగాలు సోమల ఎస్‌ఐ వెంకట నరసింహులు తదితర పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు.

చట్టవ్యతిరేకంగా ప్రవర్తించొద్దు

ప్రజాశక్తి-పలమనేరు: చట్టవ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. సోమవారం పలమనేరులో ఆయన మాట్లాడుతూ మంగళవారం సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పట్టణంలోని షాపులు, హోటళ్లు పూర్తి మూసివేయాలని సూచించారు. 144సెక్షన్, పోలీస్ 30యాక్ట్ అమల్లో ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. పోలీసుల చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

144సెక్షన్ కఠినతరం.. ప్రశాంతత కోసమే..

- ఎస్ఐ రాజకులాయప్ప

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ రాజాకులాయప్ప హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 144సెక్షన్, పోలీస్ 30యాక్ట్ కఠినంగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలీసుల చర్యలకు ప్రజలందరూ సహకరించి ప్రశాంతంగా ఉండేలన్నారు. కవ్వింపు చర్యలు, గొడవలు వంటివాటికి ప్రేరేపిస్తే కఠినమైన సెక్షన్‌లతో కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

వృద్ధమహిళ మెడలో బంగారు చైను లాక్కెళ్లిన దుండగుడు

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు పాత బస్టాండ్‌లో ఓ వృద్ధ మహిళ బెంగళూరు బస్సు ఎక్కుతుండగా ఆమె మెడలో ఉన్న బంగారు చైన్ లాక్కెళ్ళారు. సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమల మండల కేంద్రానికి చెందిన సహదేవరాజు భార్య పద్మావతమ్మ (70) ఈమె కూతురు దేవిక బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం గత నాలుగు సంవత్సరాలుగా చేస్తున్నది. పద్మావతమ్మ బెంగళూరు నుంచి సొంత పనిపై శుక్రవారం సోమలకు వచ్చినది. వచ్చిన పని చూసుకొని తిరిగి సోమవారం బెంగళూరు బయలుదేరినది. సోమల నుండి పుంగనూరు ప్రైవేట్ బస్టాండుకు వచ్చి ప్రైవేట్ బస్సు ఎక్కినది. వెనుక వైపు నుంచి ఓ దుండగుడు ఆమె మెడలో ఉన్న కేడియం బంగారు 58గ్రాములు చైను లాక్ కెళ్లారు. చోరీకి గురైన చైన్ విలువ సుమారు మూడు లక్షల రూపాయలు పైన ఉంటుంది. వెంటనే పద్మావతమ్మ చైన్ చోరీకి గురి అయినదని తెలుసుకొని జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులు ఫిర్యాదు చేసింది.